"అబ్బ....బోరు....బర్తుడే నాడు కూడ శనివారం....ఆయనగార్కి హాఫ్‌డే ఆఫీసు. తప్పకుండా వచ్చి మ్యాటినీకి తీసుకెళతానన్నారు... ఫస్టు షో టైము కూడ దాటిపోయింది. ఎప్పుడూ ఇంతే ఎవరు అడిగారు సినిమాకు తీసుకుని వెళ్ళమని! తీరికలేనప్పుడు ఎందుకు ప్రోమిస్ చేయాలి....ఆయనకే నేమిటి ఆఫీసు ఉంది? అయనగారు ఎప్పుడు."

"అలా అనకూడదు శ్రీని....నాన్నగార్కి ఆఫీసులో పని ఉండి వచ్చి ఉండరు. ఆఫీసుకు వెళ్ళకపోతే, అలా కష్టపడక పోతే డబ్బు ఎక్కడ నుంచి వస్తుంది? మనకు చదువులూ .... బట్టలూ సినిమాలూ బర్తుడేలూ అన్నీ....ఎలా చెప్పు? పాపం భోజనం చేసారో లేదో!"

"నోర్ముయ్యి....విన్నెవడూ."

"నీవే."

"షటప్!"

"నోరు మూసుకుని చూపించు."

"ఆ....చూపిస్తా! యిదిగో యిట్టా నీకు వాగుడు ఎక్కువయ్యింది. ఆడిందలా మాట్లాడతావు. తెలిసిందా రోగం కుదిరిందా?"

"నాన్నా!....అమ్మా.... ఈ రాసికెల్ ఫూల్ చంపుతున్నాడు అమ్మో!"

"ఫూల్‌నా....ర్యాసికెల్‌నా అంటావా నోటికి వచ్చినట్టు వాగుతున్నావా? అసలు నా సంగతి నీ కెందుకు? మళ్ళీ నోరు తెరచావా చంపుతా జాగ్రత్త ఏమనుకున్నావో?"

"నాన్నగార్ని రానియ్యి నీ పని చెబుతా."

"చెప్పుకో....చెప్పెట్టి కొట్టుకో....తిక్క కుదుర్చుతా నోటికి తాళం వేస్తా."

"ఎవరూ ఏడ్చేది? సాయీ ఏమిటమ్మా? ఒరేయి శీనిగా ఎందుకురా దాన్ని ఎప్పుడు చెండుకు తింటావ్ దాని పొడేగిట్టదు నీకు నీ గొడవ ఎక్కువయ్యింది.

"అమ్మా వాడు కొట్టాడమ్మా...."

"ఎందుకురా దాన్ని అలా...."

"దేనికా మరి అది చూడు ఎలా వాగుతుందో నాన్నగార్ని అలుసు ఎక్కువయ్యింది."




"ఏమో అనలేదమ్మా నాన్నగారు వచ్చి తనను సినిమాకు తీసుకుని వెళ్ళలేదని నాన్నగార్ని అంటూంటే అలా అనవచ్చా శీని. నాన్నగారు దేవుడు అన్నానమ్మా!" అందుకని కొట్టాడమ్మా నాది తప్పా అమ్మా."

* * *

"జావం పసి బిడ్డ ఏడ్చేడ్చి అన్నం కూడ తినకుండా పడుకున్నాడు. పుట్టిన రోజు కూమను. ఛీ....ఛీ ఏమి మొగవాళ్ళో అన గూడదు గాని....అందుకనే అన్నారు. మొగవాళ్ళు కుక్కలకన్నా హీనా కష్టం అని నాలుగు రోజులు ఆడదనేది యింట్లో ఎదురుగా కన్పించకపోతే పిచ్చి ఎక్కినట్టు తిరుగుతారు. మంచీ మర్యాదలన్నీ మర్చిపోతారు. అమ్మకు బాగా లేదంటే ఆయన చూస్తే ముసలాయన మరో ఆడదిక్కు కూడ లేదని ఊరికి వెళ్ళాను. అమ్మ చచ్చి బతికింది అనుకుంటే నా ఖర్మగాలి ఎబార్షన్ అయ్యింది. తెలియగానే వచ్చారు. నాలుగు రోజులుండి డాక్టర్లకు చూపించారు. "రేణూ! భగవంతుని దయవల్ల నీవు కులాసాగున్నావ్. అంతే చాలు బాగా ఆరోగ్యం వచ్చే వరకూ యిక్కడనే ఉండు. మళ్ళీ అక్కడకు వస్తే ఆ పనీ ఈ పనితో నీకు రెస్టు ఉండదు నాకోసం వర్రీ అవ్వద్దు నీవు ఆరోగ్యంగా ఉంటేనేగా." అని ఎంతో యిదిగా చెప్పారు. అంతా ప్రేమే ననుకున్నా నా అదృష్టానికి నేనే గర్వపడ్డా ఇంత నాటకం ఆడగలరని నేను అనుకోలేదు. పది సంవత్సరాల నుండి కాపురం చేస్తున్నా యిద్దరు పిల్లలు ఎంతకైనా తెగిపోయారు. వయస్సు వచ్చి ఏమిలాభం? సిగ్గూ....మర్యాదా లేనప్పుడు ఎదురింటి మామ్మగారు ఎందుకు అబద్ధం చెబుతారు? ఏమీ లేక పోతే ఎప్పుడూ లేంది యిప్పుడే ఎందుకు చెబుతారు ఆమెగారు విప్పు ఉంటేనేగా పొగ ఆమె అలాంటి మనిషి కూడ గాదు."

"ఇంట్లో ఎవరో అమ్మాయి వారం రోజులు ఉందట ఆ అమ్మాయి ఈయన

...రు మరెవరూ లేరు బ్రహ్మకైనా పుడుతుంది రెమ్మ తెగులు భగవంతు నా ఖర్మ అనుకోవాలి ఏమంటే "స్నేహితుడి భార్య" అన్నారు. స్నేహితుడికి జబ్బు చేసిందట డాక్టరుతో పరీక్ష చేయించుకోటానికి యిక్కడకు వచ్చారట... ఇంకో ఎక్కడ డాక్టర్లకు చూపించటానికి తీరిందేమో ఆ డాక్టరు ఏవో టెస్టుల కోసమని అతగాడిని నర్సింగ్ హోములో చేరమన్నారట అంతా కథలా ఉంది. ఆయన గారు నర్సింగ్ హోములో ఉంటే ఆమెగారు యిక్కడ మకాం పెట్టింది. ఇంకేం మొగుడా జబ్బు మనిషి ఈయనకేం ఎర్రగా బుర్రగా నంసారి గారూ పరువూ మర్యాదా ఉండకర్లా హోటల్లో ఉండాలిగాని ఎవరూ ఆడ మనిషి లేని యింట్లో లేనని తెలిసి కూడ మరో మొగవాడితో ఆ మొగుడికి ఎలా తోచిందో అసలు అతగాడికి ఈ వయ్యారి యిక్కడ మకాం పెట్టిందని తెలుసో లేదో వీళ్ళు ఇద్దరూ కలిసి నీకు మీవారు లేరు నాకూ నా వారులేరు. అనుకుని నాటక మాడి ఉండాలి....కులాసాగా కాపురం చేసి ఉంటారు. ఎవరినని ఏమి లాభం మన బంగారం మంచిదయితే పాడు ఉద్యోగం ఈ ప్రమోషన్ ఎందుకు వచ్చిందో నా ఖర్మ కాలి అయ్యిఉంటుంది. అప్పటిమండే ఈ బుద్దులు యింతకు ముందు ఉదయం పది గంటలకు బయలుదేరి వెళ్ళి సాయంకాలం ఆరుగంటలకల్లా తిరిగి వచ్చేవారు. పిల్లలను కారుకు తీసుకుని వెళుతూ ఉండేవారు. రోజూ దగ్గర కూర్చొని చదివించేవారు. పిల్లలంటే ప్రాణం అన్నట్టుగా ఉండేవారు. ఇప్పుడో అసలుని ఏమిలాభం. మంచుకుపోయినట్టు ఉదయం ఎనిమిది గంటలకే బయలుదేరి వెళతారు. రాత్రి వచ్చేటప్పటికి ఆయన దయ పిల్ల ఎదురు చూసి చూసి నిద్రపోతారు. వక్క గొడవ ఆయనకు పడితేగా? అంతా ప్రేమగా ఉండే ఆయన ఎలా మారిపోయారంటేనా? ఫారిన్ కంపెనీగా ఆడవాళ్ళకేం... సరదాలకేం ఒకసారి బలవంతాన ఒక పార్టీకి వెళ్ళాను." నిజంగా వాళ్ళు మన ఆడవాళ్ళేనా "అనిపించింది. సిగ్గేసింది ఏమి ఫ్యాషన్లో? వాళ్ళ మొగవాళ్ళు ఎలా ఊరుకుంటారో ఆడపెత్తనం అయ్యి ఉండాలి ఆడది అంత విచ్చలవిడిగా తిరుగుతూంటే మొగవాడ్ని అని ఏమి లాభం?"

"ఇప్పుడంతా ఆఫీసర్‌గారి భార్యతోనట. పున్నమ్మగారు ఎందుకు చెబుతారు? పని గట్టుకుని ఆ పేట నుండి ఈ పేటకు రావలసిన అవసరం ఆమెకు ఏమి వచ్చింది? నా ఆరోగ్యం సంగతి చెప్పేటప్పటికి కన్నీళ్ళ పర్యంతం అయ్యింది. నొసటన అంత పెద్ద కుంకుమ బొట్టుతో పున్నమ్మగారిని చూస్తే చచ్చి పోయిన మా పెద్దమ్మ గుర్తుకు వస్తుంది....ఏ లోకానుందోగాని నడిస్తే అరిగిపోతానన్నంత ప్రేమగా పెంచింది. డబ్బు ఎందుకే యివ్వాళ ఉంటుంది రేపుపోతుంది అబ్బాయి బుద్ధిమంతుడు చదువుకున్నాడు మనం యిచ్చే ఆస్తే చాలు. అని ఎంతో పట్టు పెళ్ళి చేయించింది. నన్ను యిలా కుమిలి చావమని యివి అన్నీ చూడకుండానే ఆమె దోవ ఆమె చూసుకుంది. ఎవరినని ఏమి లాభం పుణ్యం కొద్దీ పురుషుడు అన్నారు. తక్కువ నోములు నోచి ఎక్కువ ఫలితం కావాలంటే నా లాగే అనుభవించాలి."

"ఏమిటమ్మా ఏదో బాధ పడుతున్నట్టున్నావ్, ఆడదానికి ఎన్ని కష్టాలో చూడు. మొగవాళ్ళకేం మహారాజు పది రోజులు జాగ్రత్తగా ఉంటే, సరిపోతుంది.... అలా భయపడితే ఎలా ధైర్యంగా ఉండాలి...." అని ఆమె ఎంతో ఆప్యాయంగా అన్నప్పుడు ఆమె ఒడిలో తల పెట్టి చిన్న పిల్లలా ఆపురుమని ఏడ్వాలనిపించింది.

"అడిగారు పెద్దమ్మగారు ఆయన."

"ఏమైనా విసుక్కుంటున్నాడా? అలాంటి మనిషిగాదే? నాకు ఏదో భయంగా ఉంది. నా విషయం ఆయనకు తెలుసు డాక్టరు కూడ చెప్పారు.

"అవునమ్మా అలాంటిదే కాని నేను నమ్మలేదు. మొదట్లో ఆఫీసులో కూడ అంతా ఒకటే గొడవగా చెప్పుకుంటున్నారట ఆయనగారు చెప్పారు అబ్బాయి అలాంటి మనిషిగాదని గిట్టని వాళ్ళు అసూయతో పుట్టించిన పుకార్లు ఎంతగానో వాదించాను. నిజమేనన్న మాట. ఆఫీసర్ భార్య అబ్బాయి అంటే ఎంతో ప్రేమగా ఉంటుందట...." నా అదృష్టం మంచి టైములో రిటైర్ అయ్యాను. లేకపోతే తలఎత్తుకునే పని ఉండేది గాదు...."అని ఆయనగారు అనుకుంటాడు. ఈ మధ్య నీవు లేనప్పుడు ఇంట్లో ఎవరో అమ్మాతో ఉన్నాడట గదూ."

"అవును ఎదురింటి అమ్మగారు కూడ చెప్పారు. ఏమి చేయమంటారు? అంతా నా ఖర్మ."

"అలా నిరుత్సాహ పడగూడదమ్మా యిలాంటప్పుడే ధైర్యంగా ఉండాలి.... మంచి మార్గములో పెట్టటానికి ప్రయత్నించాలిగాని అలా బెంబేలు పడిపోతే

పర్వతనేని గంగాధరరావు

ఎలా? జీవితంలో యిలాం ివి ఎప్పుడో ఒకప్పుడు వస్తూనే ఉంటాం . అన్నిటినీ సర్దుకుపోతేనే సంసారం. వారు కూడ ఒకప్పుడు చాలా గొడవ చేసారు.... రెండు మూడు సార్లు చాలా ప్రొద్దుపోయి యింటికి వచ్చారు. యెక్కడైనా స్నేహితుల యింటికి వెళ్ళి ఉంటారనుకుంటాను. ఆయనగారు కూడ అలా చెప్పారు. నవ్వుతూనే "హోటల్ అనుకున్నారా?" అని మందలించేదాన్ని ఆ తరువాత ఒకసారి కొంచెం తాగి వచ్చారు. చాలా గట్టిగా చెప్పాను. ఇక యెప్పుడూ అలా చేయరనుకున్నాను ఆయన అప్పటి ప్రవర్తనను బట్టి నేను అ నాటకం అని తెలుసుకోలేక పోయాను. నమ్మనమ్మకవో చాలా పొద్దుపోయిం . అయనగారు నన్ను పిలవటాన్ని బట్టీ, తలుపు కొట్టే దాన్ని బట్టీ నాకు తెలుసు ఆయన మంచి విషాలో ఉన్నారని అంతే ఏమీ ఎరుగనట్టు తలుపు తీయకుండా నిద్రపోయినట్టు నటించాను. వరండాలో రాత్రి అంతా ఉన్నారు. తెల్లవారిన తరవాత ఆయనకంటే ముందుగా నేనే గొడవ చేయటం మొదలు పెట్టాను. ఇక యెప్పుడూ అలా చేయనని ప్రమాణం చేసారు. కాని వాళ్ళనీ అని లాభం లేదు ...పరిసరాలూ పరిస్థితులూ అలాంటివి ందల ఒక నెల రోజుల తరువాత అలాగే తప్ప తాగి వచ్చారు. మరునాడు నేన పుట్టి వింటికని ప్రయాణ మయ్యాను... పెట్టె సర్దుకుని వివిపించేటట్టుగా పనిమ షిని వెళ్ళి స్టేషనకు వెళ్ళటానికి ట్యాక్సీ తెమ్మనిపంనును తాళాలు ఆయన ప్రక్క మీదకు విసరి వేసాను. అప్పటికి ఆయనకు విషా తగ్గింది. పని మనిషి క డ లేదు. చాలా గట్టిగా చెప్పాను, "చచి నా ఈ కొంపలో కాలుపెట్టను. మీకూ నాకూ సంబంధం లేదు. మీ దారి మీది నా దారి నాది నేను మీకు వంటగత్తెనూ గాను మీ వంపుడుగత్తెనూ గాదు." అంటూ నోటికి వచ్చినట్లు మాట్లాడాను. నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను. గజగజా వణికిపోయారు. వచ్చి రెండు చేతులూ పట్టుకుని "నా పరువు కాపాడు తప్పే ...యిక ఎప్పుడూ చెయను . నలుగురిలో అనవసరపు పాలు చేయకు, ఆఫీసులో తల ఎత్తుకుని తిరగను కొత్త ఆఫీసర్ వచ్చాడని పార్టీ యిచ్చారు. వద్దన్నా ఆరోగ్యం బాగా లేదని అబద్దం ఆడాను కూడాను కాదు కూడదు అని బలవంతం చేసారు ఈసారికి" అంటూ ఎంతో ప్రాధేయ పడుతూ యెన్నో ప్రమాణాలు చేసారు. మళ్ళీ తెగే వరకు లాగగూడదుగా ... ఈ సారి ఇచ్చి తంగ వెళ్ళిపోతానని వచ్చిన టాక్సీని త్రిప్పి పంపాను. తరువాత యెప్పుడైనా నలుగురు కోసం కొంచం తాగవలసి ఉంటుందని ముందుగానే నాకు చెప్పేవారు మరి యెప్పుడూ యింతవరకు అలా తాగిరాలేదు. దీనికి తోడు ఆడవాళ్ళ గొడవ కూడ ఉంటే నా అదృష్టం కొద్దీ అలాంటివి యెప్పుడూ లేదు. సంసారం అన్న తరువాత యెన్నో గొడవలు వస్తూ ఉంటాయి. ఏమి చేస్తాం అన్నింటికీ తల వొగ్గి సామదానోపాయాలతో సమర్థించుకుంటూ సంసారాన్ని నడుపుకు రావాలి ముల్లు వచ్చి ఆకు మీద పడ్డా... ఆకు వెళ్ళి ముల్లు మీద పడ్డా నష్టం ఆమెకేగా అంటూ ఆడదాని బ్రతుకు కూడాను.నలుగురి నోట బడితే బ్రతుకు బజారు పాలు అవుతుంది యెంతో మంచి వాడు అనుకుంటూ ఉండేదాన్ని ఏ పుట్టలో ఏ పాముందో తెలుసుకోవటం సాధ్యమా? ధైర్యంగా ఉండి....ఏమీ యెరుగనట్టుగానే గంభీరంగా ప్రవర్తిస్తూ....ధైర్యంగా ఉండి ఏమీ ఏమీ యెరుగనట్టుగానే గంభీరంగా ప్రవర్తిస్తూ అన్నీ చక్కబెట్టుకో అవసరమైనా ఉంటే నాకు కబురు చేయిఅమ్మా నా కొడుకు లాంటి వాడు చెప్పమంటే నేనే వచ్చి మాట్లాడతాను. తప్పే ముంది మధ్యలో మనకు లెకపోతే మా వారిని మందలించమని చెప్పనా? ఆయనగారు చెప్పే దాన్ని బట్టి చూస్తే చాలా దూరం పోయి నట్టుంది వ్యవహారం జాగ్రత్తగా సరి చేసుకోవాలి....కీడెరిగి బాధపెట్టాలి.... ఒకసారి మనస్సులు విరిగితే....అతకటం కష్టం వస్తానమ్మా...."

* * *

ఓహో! పున్నమ్మగారు వచ్చి వెళ్ళిందా పాపం యెందుకో యెన్నడూలేంది.... ఇప్పుడు అంత ప్రేమ పుట్టు కొచ్చింది ఆమెకు సరే యింకేం అగ్నికి నూనె తోడు అన్నారు. అనుమానాలతో నీవు చచ్చి పోతున్నావ్ సంసారం సాఫీగా నడచి పోవాలంటే నా మీద నీకు నీ మీద నాకూ నమ్మకం ఉండాలి వేణు అలాంటి నమ్మిక భార్యా భర్తల మధ్య యెప్పుడు ఉండదో అప్పుడు ఆ సంసారం నరక ప్రాయంగా తయారవుతుంది....నీనారి నీది....నా దారి నాది అనేవరకూ వస్తుంది. అలా అపనమ్మిక రాకుండానే ఉండాలి గాని ఒకసారి వచ్చింది. వేర్రి తలలు వేస్తాయి. జీవితాల్ని నాశనం చేస్తాయి. కడివెడు పాలల్లో ఒక బొట్టు విషం చాలు రేణూ. ఏదో వేదాంతాన్ని చెబుతున్నాననుకోకు. కొన్నాళ్ళ క్రితం నీవు సుమిత్రను గురించి అడిగినప్పుడు పని పిల్ల చెప్పి ఉంటుంది, ఏదో మాటవరసకు అడిగి ఉంటావనుకున్నాను....కాని నా మీద నీకు అలాంటి అభిప్రాయం ఉందని అనుమానం నీలో యిలా గూడు కట్టుకుపోయి చెదల లా నీ హృదయాన్ని తొలుస్తుందని గాని నేను వూహించలేక పోయాను. నా ఆఫీసు గొడవలతో నేను నాకు సరిపోయింది. ఇప్పుడు నీవు అడగటానికి బట్టి చూస్తే వెనకటివి గుర్తు తెచ్చుకుంటే అన్నీ నీకు వివరంగా యిది వరకే చెప్పి ఉంటే, బాగుండేదనిపిస్తుంది. ఇలా అవుతావనీ వన్నుగురించు అంత నీచంగా



ఎవరు చెప్పినా నమ్ముతావని కలలో కూడ అనుకోలేదు రేణూ. పది సంవత్సరాలు అయ్యింది. యింతేనన్న మాట నీవు నన్ను అర్థం చేసుకున్నది. నా బాధలో కొన్ని విషయాలు చెప్పి నిన్ను కూడ బాధ పెట్టగూడదనుకున్నా కాని మంచికిగాక చెడుకు నీవు యింత విలువగట్టి నీవు బాధపడుతూ పిల్లల్ని కూడ అలాగే అనుకొనేటట్టు ప్రవర్తించుతావు అనుకోలేదు రేణూ."

"కన్నబిడ్డల కోరికలు తీర్చి వాళ్ళను సంతోషపెట్టాలని ఎవరికుండదు? నాకు పిల్లలంటే ప్రాణం కన్నా ఎక్కువని నీకు

ఒక ట్రైనులో బైరాగి ఒకడు ప్రయాణం చేస్తూ వుంటాడు. పక్కనున్న ప్రయాణికుడు వాడిని పరిశీలనగా చూసి—

''ఎక్కడినుంచి వస్తున్నారు స్వామీ?''

''తెలీదు.''

''పోనీ, ఎక్కడికెళ్తున్నారో చెప్పండి?''

''తెలీదు.''

''తెలీదా?''

''అదే రహస్యం! ఈ లోకంలోకి ఎక్కడ్నుంచి వస్తున్నామో, మళ్ళీ ఎక్కడికి వెళ్తున్నామో మనకు తెలీదు.''

''మీ దగ్గర టిక్కెట్టుందా?''

''లేదు.''

''మరి ప్రయాణం ఎలా చేస్తారు.''

''అది మాత్రం నాకు తెలుసు.''

---

తెలుసు... నా యీ శ్రమ అంతా వాళ్ళ కోసం కదూ....బాబు పుట్టిన పండుగ నాడు వాడికి చెప్పినట్టు ఆఫీసు నుండి వచ్చి సినిమాకు తీసుకొని వెళ్ళలేక పోయాను. ఆఫీసులో ముఖ్యమైన పనివుండి రాలేదు. అయినా ఆఫీసు పని ముఖ్యమా....వాడి పని ముఖ్యమా చిన్న వాడు యెంతో గొడవ చేసాడు. సరే నీవు వాడికి వంత పాడావు పాయిచెబితే నాకు ఆశ్చర్యం వేసింది. నిన్ను అడగాలను కుంటేనే.... యెందుకు గొడవ మరల దానిని కొట్టి చంపుతావు అనుకుని ఊరుకొన్నా తరువాత ఆ విషయమే మరిచి పోయాను. యెందుకు రేణూ....ఆ పసివాళ్ళ హృదయాలను కూడ కల్మషం చేయటం? లేని పోని అనుమానాలతో....మనం మాడి పోతున్నాం చాలదూ! వాళ్ళ బ్రతుకులు కూడా మనలాగే అవ్వాలా!''

''నేను యింట్లో....ఎవరో....ఒక అమ్మాయిని తీసుకుని వచ్చి పెట్టానని.... నాలుగు నెలల నాడు వచ్చిన యెదురింటి ఆమె చెప్పితే నమ్మావు. పది సంవత్సరాలలో 'నీవే నాకు....'' అని మనం యెన్ని సారు అనుకున్నాం. అంతా ఒక నటనేగదూ! అయినా అబద్ధానికి ఉండవు విలువ నిజానికి యెలా వస్తుందిలే! ఈ నాడు నీకు ఆమె మాట గురి అయ్యింది గాని అప్పుటప్పుడు వాళ్ళను వీళ్ళనూ గురించి నీవు ఎన్నెన్ని విషయాలు చెప్పావో గుర్తు లేదు. వాటి అవసరం లేనప్పుడు గుర్తు కూడ ఉండదులే.... వాళ్ళంటే నీకు ఎలాంటి అభిప్రాయ ముందో నాకు తెలుసు వాళ్ళను గురించి నీవు చెప్పినవన్నీ నాకు గుర్తున్నాయి. అందువల్లనే నిన్ను బాధ పెట్టటం యిష్టం లేక, నేను వాళ్ళింటికి ఎన్నోసార్లుపిలిచినా భోజనానికి వెళ్లలేదు.''

''సుమిత్రను గురించే గాదు నా అనుమానం. ఆమె నా ప్రాణ స్నేహితుని భార్య. నాకుదిక్కు ముక్కులేని రోజుల్లో చదువుకోటానికి అండగా నిలిచి నన్ను ఇంతవాడినిగా చేసిన ధర్మదాత భార్య నా జీవితంలో వెలుగును చూపి యీ ఇంట్లో దీపాన్ని వెలిగించిన విశ్వామి భార్య సుమిత్ర, అమ్మాయినీ నీవు అనుమానించావు గదూ రేణూ! దురదృష్టంకొద్దీ అతడికి జబ్బు చేసింది మంచివాళ్లకే గా కష్టాలు. కాకపోతే వాడి కేమిటి, ఆజబ్బు ఏమిటి? పదిహేను సంవత్సరాలకు పైనవుతుంది. మేము యిద్దరం ఒకరిని ఒకరం చూసుకుని. రాకపోకలు కూడా లేవు. సడన్‌గా స్టేషన్‌కు ఏదో పనిమీద వెళ్ళాను. నేను సరిగా గుర్తు పట్టలేక పోయాను. నేను అతడివంక చూశాను. అతడు నా వంక చూస్తున్నాడు ధైర్యం చేసి నేనే దగ్గరకువెళ్ళి ''మీరు కుమార్?''

''అవును రాజా నేనే రా'' అంటూ నా చేతులు పట్టుకుని బొటబొటా కన్నీళ్లు కార్చటం మొదలుపెట్టాడు. నాకూ దుఃఖం ఆగలేదు. అలాంటి పరిస్థితులలో వాడిని చూస్తానని అనుకోలేదు. కుమార్‌ని ఏ మాత్రం తెలిసినవాడైనా అలాంటి పరిస్థితులలో ఉన్న అతడ్ని హోటల్లో ఉండనివ్వడు. ఇంటికి వస్తూండగా సుమిత్రతో ''సుమిత్రా వీడు ఎవరో తెలుసా? నా ప్రాణంలో ప్రాణం? వాడు నాకు మొదటి ప్రాణం. ఆ తరువాతనే ఎవరైనా....'' అన్నప్పుడు వాడికాళ్ళపై పడి ఏడ్వా లని పించింది. అలాంటిది మా అనుబంధం రేణూ....వాడు వద్దన్నా....కాదుకూడదని ఎంతో బలవంతాన యింటికి తీసుకొచ్చాను. జీవితం సార్థకమైనంత తృప్తి పడ్డాను. ఇక్కడ ఉన్నన్నాళ్ళూ ఏదోక రకంగా వాడికి సేవచేయగలిగాను. గదా అని ఎంతో సంతోషపడ్డాను. ఇలా బాధపడవలసి వస్తుందని కలగానైనా అనుకోలేదు....''

''పరీక్ష చేయటానికి డాక్టర్ను ఇంటికి పిలిపించాను. రెండు రోజుల తర్వాత కొన్ని పరీక్షలు చేయటానికి కుమార్ నర్సింగ్ హోములో ఉండా లన్నాడు డాక్టర్. అందువల్ల ఆమె మనయింట్లోనే ఉంది. ప్రొద్దున్నే ఆమెను నర్సింగ్ హోములో విడిచిపెట్టి డాక్టరుతో మాట్లాడి పళ్ళూ, మందులూ యింకేమయినా కావాలంటే కొనిఇచ్చి నేను ఆఫీసుకు వెళ్ళేవాడిని. రాత్రికి అందరం నర్సింగ్‌హోమ్‌లోనే భోజనం చేసేవాళ్ళం. నీవు నమ్మానమ్మకపో! వాళ్ళు ఉన్నన్నాళ్ళూ మా ఆఫీసర్ యింటివద్దనుండి అందరకూ భోజనాలువచ్చేవి. వాళ్ళకూ, కుమార్‌కూ! సుమిత్రకూ ఏమిటో సంబంధం అని కూడ నీకు అనుమానం రావచ్చు. కుమార్ కోసమని నేను ఆఫీసుకారు అడిగాను. అప్పుడే ఆఫీసరుగారితో నాకూ కుమార్‌కూ మధ్య స్నేహాన్ని గురించీ అతడి వ్యాధిని గురించీ అన్ని విషయాలూ వివరంగా

చెప్పాను. నీవు లేవనికూడా చెప్పాను. ఆయన భార్యకు చెప్పిఉండాలి ప్రతి రోజూ సాయంకాలం నర్సింగ్ హోముకు వచ్చి వెళుతూవుండేవారు. సుమిత్రను ఆఫీసరుగారి భార్య వాళ్ళ ఇంటివద్ద ఉండమంది. ఆమెకు యింగ్లీషు రాదు. వాళ్ళ పద్ధతులు అవీ తెలియవనీ వెళ్ళటానికి అంత యిష్టపడలేదు. పాపం ఆమె బాధను గుర్తించి నేను ఆఫీసరు భార్యకు చెప్పాను మన యింట్లోనే ఉంటుందని. మనిషిని అపార్థం చేసుకోవటం చాలా తేలిక రేణూ-మనిషి చాలా తేలికగా చేయగలపని అదేనేమో? కుమార్‌కు మందులు కావలసి వచ్చాయి. అవి యిక్కడ దొరకవన్నారు. అమెరికానుంచి రావాలట. మా ఆఫీసరు వెంటనే అమెరికాలోని అతడి స్నేహితుడికి రాసారు. ఆ మందులు యీ పాటికివచ్చి ఉండాలి. కుమార్ బ్రతికి బయటపడాలి. నాకు కావలసింది అదే రేణూ. ఎవరేమనుకున్నా ఏది ఎలా ఉన్నా నాకు యీ నాడు కావలసింది కుమార్ మామూలు మనిషి అవటం ప్రతి నిమిషం. అదే ఆలోచన నాకు. ఆ బాధతో కుమార్‌ను గురించి ఆలోచనంతో ఆఫీసులోని కొన్ని గొడవలతో నీ విషయం పట్టించుకోలేక పోయాను. మరో ఆలోచనకే నాకు తీరికలేకపోయింది. మా ఆఫీసరూ ఆయనభార్యా కుమార్. సుమిత్రా అలాంటివాళ్ళు మనుష్యులు రేణూ అవసరంకొద్దీ మనిషిని ఉపయోగించుకుని తెప్ప తగలేసే వారూ స్వార్థంతో హీనంగా ఇతరిని అపార్థం చేసుకునే వాళ్ళూ మనుష్యులా రేణూ? అది ఈనాటి నాగరికతా లక్షణ మేమో?

"పున్నమ్మగారు నీకు ఎన్నోచెప్పింది గదూ! నాకూ ఆఫీసర్ భార్యకూ సంబంధం ఉందనికూడ చెప్పిఉండాలి. మొగుడికి తగిన పెళ్ళాం. అతగాడిని డిస్మిస్ చేద్దామనుకున్నారు. దానికి నేను కారణమని అతని ఉద్దేశం. అతడి చెడు ప్రవర్తనవల్లేనని అతను గుర్తించాడు. దాన్ని కప్పిపుచ్చుకోటానికి నేనే కారణమని నా మీద అభాండాలు వేశాడు ఎన్నో లంచాలు పుచ్చుకున్నట్టు ఆఫీసులో రికార్డువుంది. ఒకసారి హైదరాబాద్ క్యాంపుకు వెళ్ళినప్పుడు అక్కడి గెస్టు హౌస్‌లో ఒక బజారు ముండతో మకాం పెట్టాడు. అక్కడ వున్నతనకి తన భార్య అని చెప్పాడట. ఒకరాత్రి బాగా త్రాగి పోట్లాడుకున్నారు. గ్లాసులు విసిరేసుకున్నారో ఏమో కాఫీబోర్డుల అద్దాలు పగులగొట్టారు. గదిఅంతా గాజుపెంకులు. చిందరవందరగా వుంది. రాత్రికి రాత్రే వాళ్ళు ఉడాయించారు. మరునాడు ఆ గెస్టు


**30 రోజులలో తమిళ భాష వెల: 2-90**

**30 రోజులలో హిందీ భాష వెల: 2-90**

**30 రోజులలో ఆంగ్ల భాష వెల: 3-75**

తెలుగు మూలముగా తమిళము, హిందీ, ఆంగ్లము చదువుటకును వ్రాయుటకును మాట్లాడుటకు ఇది ఓ ప్రసిద్ధమైన పుస్తకం.

**ట్రాన్సిస్టర్ రేడియో వెల: 3-50**

తెలుగు మూలముగా మీరే స్వయముగా ట్రాన్సిస్టర్ చేయుటకు ఇది ఓ ప్రసిద్ధమైన పుస్తకము.

NATIONAL INTEGRATION
LANGUAGE SERIES
TO BE LEAKNT IN 30 DAYS

| | | Rs | P. |
|---|---|---|---|
| 1. | Tamil Through English | ... 2 | 90 |
| 2. | Tamil Through Hindi | ... 2 | 90 |
| 3. | Tamil Through Telugu | ... 2 | 90 |
| 4. | Telugu Through English | ... 2 | 90 |
| 5. | Telugu Through Tamil | ... 2 | 90 |
| 6. | Telugu Through Hindi | ... 2 | 90 |
| 7. | Hindi Through English | ... 2 | 90 |
| 8. | Hindi Through Tamil | ... 2 | 90 |
| 9. | Hindi Through Telugu | ... 2 | 90 |
| 10. | Kannada Through English | ... 2 | 90 |
| 11. | Malayalam Through English | ... 2 | 90 |
| 12. | English Through Tamil | ... 3 | 75 |
| 13. | English Through Telugu | ... 3 | 75 |
| 14. | Sanskrit Through English | ... 3 | 50 |
| 15. | Bengalee Through English | ... 3 | 50 |
| | AND BALAJI'S | | |
| | Book of Idioms | ... 2 | 50 |
| | Book of Essays | ... 2 | 50 |

BALAJI PUBLICATIONS
17, Oil Monger Street, Madras-14.

హోప్ మేనేజరు ట్రంక్‌కాల్ చేసి అంతా చెప్పాడు. ఏమీ ఎరుగనట్టు యింటికి కబురుచేశారు. పున్నమ్మగారు యిక్కడే వున్నట్టు తెలుసుకున్నారు. యిలాంటివి ఎన్నో చేశాడు. అప్పుడు కంపెనీ డిస్‌మిస్ చేయాలనుకుంది. నన్ను ఆఫీసర్‌కు చెప్పమని ఎన్నో విధాలుగా బ్రతిమాలాడాడు. నా మనస్సు ఒప్పలేదు. ఆఫీసరు ఒప్పుకోడు. నా మాట జారుపోతుందని తెలుసు అతడి ప్రవర్తనవల్ల కుటుంబం నషర్ అవ్వకూడదని డిస్మిస్ చేయకుండా రిటయిర్ అయినట్టుగా చేయించి, కుటుంబానికి కొన్ని లాభాలు కలిగించాను. అదే నేను చేసిన పొరపాటు. పాపం కూడాను. యీ మాటే ఆఫీసర్ కూడ అన్నారు! దీని పర్యవసానం? కనపడ్డవాళ్ళకల్లా నన్నుగురించి నోటికివచ్చినట్టు చెబుతున్నాడు. నాకూ ఆఫీసరుభార్యకూ సంబంధం ఉన్నట్టు పుకారుచేశాడు. ఆఫీసరుకు నన్నుగురించి ఆకాశరామన్న ఉత్తరాలు రాశాడు. నీవు ఊరునుండి వచ్చావని తెలిపివుంటుంది. అందుకనే పున్నమ్మగారు పనిగట్టుకొని వచ్చింది. ఇన్నాళ్ళూ లేంది యిప్పుడు ఎందుకు వచ్చింది ఆమె? నీకుకూడ మీ వూరు ఒక ఆకాశరామన్న ఉత్తరంవచ్చిందాలే. అడ్రసు తెలియదేమో!మనుష్యులు! ఎంతకైనా తగిపోయారు. ఒకరిని అని ఏమి లాభం? ఇంతకన్నా నేను నీకు చెప్పవలసింది ఏమీ లేదు. మన విషయం పిల్లల వరకూ వెళ్ళనీయవద్దని నేను కోరుకుంటున్నా. సాయి చాలా తెలివిగలది. బాబు పుట్టినరోజునాడు "ఎందుకునాన్నా ఇంత ఆలస్యంగా వచ్చావ్? అమ్మ నీతో మాట్లాడటం లేదా? అన్నకూ, అమ్మకూ నీపై చాలాకోపం వచ్చింది.నవ్వుమంచివాడవు అన్నానని కొట్టారు నాన్నా" అని ఆవురుమని ఏడ్చింది. నేను ఆ రోజు ఎలా కుమిలి పోయానో భగవంతుడికే తెలియాలి. ఆ పసిబిడ్డడు మాత్రంకూడ నీవు అర్థంచేసుకోలేకపోయావ్. గుట్టుగా బ్రతకాలంటే మనలో ఎవరో ఒకరు సర్దుకుపోవాలి? అదే నా తపన యిక నీఇష్టం.

* * *

"నాన్నా...."

"ఏమమ్మా!....ఇంకా నిద్రపోలా!"

"నీవు రాలేదుగా.... యీ వుద్యోగం మానెయ్యి నాన్నా....యిలాఅయితేరోజూ ....జబ్బుచేయదూ! నాకు బట్టలూవద్దు.... చదువూ వద్దు... మనవూరు వెళ్ళిపోదాం"

"...................."

"ఏమిటి నాన్నా....నా ముఖంపై నీళ్ళు పడ్డాయి...."

"ఏమీ లేదమ్మా...నేను వస్తూండగా ....ఒక అమ్మాయి అత్తవారింటికి వెళుతూంది. ఆ అమ్మాయి అమ్మా నాన్నా పంపిస్తూ ఎంతో దుఃఖపడ్డారు. అది గుర్తుకు వచ్చింది కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.... నీవుకూడ అలా వెళ్ళిపోతావుగా!..."

"నీవూ నాతోపాటే వస్తావుగా(నాన్నా మరిచిపోయావా? మరిరావా? నాన్నా?"

"అవునమ్మా... మర్చేపోయా తప్పకుండా వస్తా నీ దగ్గరే ఉంటా...."

"నాన్నా....అమ్మ ఇవ్వాళ నన్ను కొట్టలేదుగా!...."

"నోరు మూసుకుని నిద్రపో!...మరీ వాగుడుపిట్ట అవుతున్నావ్....నీళ్లు ఆరిపోతున్నాయి....స్నానానికి లేవండీ ..."

"నాన్నా....రాత్రిళ్ళు నీవు స్నానం చేయటం లేదుగా!...., మర్చిపోయా.... నీకు ఉత్తరం వచ్చింది నాన్నా....అమ్మ చింపి చదివింది, తప్పుగాదూ!...."

"లేదమ్మా....పద పొద్దుపోయింది.... యిక నీవు నిద్రపో...."

"ఇదిగోండి.... ఉత్తరం ....తొందరగా స్నానానికిలేవండి పొద్దుపోయింది."

* * *

ప్రియమైన రాజూ

"క్షేమం. నీ భార్యా పిల్లలూ వచ్చి ఉంటారనుకుంటాను. అందరూ క్షేమమని తలంచుతాను. నెలరోజులు పైనయ్యింది గదూ మేము ఇక్కడికివచ్చి. ఉత్తరం రాయనందుకు అన్యథా తలంచవలదు మద్రాసునుండి తిరుపతి వెళ్ళిన విషయం నీకు తెల్సుగా! అక్కడ దాదాపు వారం రోజులు ఉన్నాం. ఎంతో ప్రశాంతంగా హాయిగా ఉంది. వారంరోజులు ఉన్నట్టే లేదు. ఇంటికి వచ్చిన తరువాత అంత బాగుండక పోవటంతో ఉత్తరం రాయలేక పోయాను. నీవు అత్యంత ప్రేమతో రాసిన ఉత్తరాలు రెండు చేరాయి."

రాజా మనుకుంటూ ఉండగానే....మా డాక్టరు వచ్చి "అమెరికానుండి యింజక్షనులు వచ్చినాయి; వెంటనే తీసుకోవాలి అవి మనిషిని బలహీనపరుస్తాయి బ్లడ్డు యివ్వవలసి ఉంటుంది. కాబట్టి నర్సింగ్ హోమ్‌లో చేరాలి" అన్నారు. రెండు రోజులయ్యింది యింటికివచ్చి. ఇప్పుడు కొంచం తేలికగానే ఉంది. మళ్ళీ రాకుండా ఉండాలిగా."

"రాజూ .... తలచుకుంటే కళ్ళవెంట నీళ్లూ వస్తున్నాయి. పదిహేను సంవత్సరాల తరువాత అనుకోకుండా కలుసుకున్నాం....నీవు ఏదో పనిమీద స్టేషన్‌కు రావటం నన్ను గుర్తుపట్టటం....కాదు కూడదని మీ యింటికి తీసుకునివెళ్ళటం మీ ఆఫీసరుగారితో పరిచయం గలగటం! ఆయన వెంటనే అమెరికాకు ఆయన ఫ్రెండుకు యింజక్షన్‌లకు ఉత్తరం రాయటం అంతా ఒక కలగా ఉంది! అందుకే జీవితం ఒక కలలాంటి దన్నారేమో! మనుష్యులలో మీ ఆఫీసర్ ఆయన భార్యా లాంటి వాళ్ళు ఉంటారంటే

వాళ్ళను చూడక పోయినట్టయితే నమ్మే వాడ్నిగాదు. నా అనుభవాలు అలాంటివి రాజు. ముఖపరిచయం లేకపోయినా ఒక మనిషి బాధను తెలుసుకుని ఎంతో శ్రద్ధ తీసుకుని విలువ కట్టలేని సహాయాన్ని చేశాడు మీ ఆఫీసర్. వాళ్ళిద్దరు ఎంతో దగ్గర బంధువులలా వచ్చి రోజూవచ్చి చూసిపోతూ ఉండేవారు రోజూ భోజనాలు పంపిస్తూ ఉండేవారు. మనిషికి మనిషిపై అంత అభిమానం మమతలూ మమకారాలూ ఉంటాయా? ఇంగ్లీషులో వారికి నాకు రాయటానికి చేతకాదు. నా తరపున నీకు నా విషయం అంతే యింటి క్షేమల విషయం ఆరోగ్య విషయమూ చెప్పి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకోగోరుతాము.''

''ఈ రోజున ఎందుకనో గాని ఎన్నో సంగతులు గుర్తుకొస్తున్నాయి. గతం అద్దంలా ఉంది. ఏమేమి రాస్తానో విసుక్కోవు గదూ! రాజూ! నాకు గుర్తుంది! మనం చదువుకునే రోజుల్లో ఎన్నోసార్లు మీ యింటికి వస్తానన్నాను! నీవు ఒకసారి కూడ రమ్మనమనలేదు. ఒకసారి శెలవల్లో నీకు చెప్పకుండానే నేనే వచ్చాను. ఆ తాటాకు పాక, చుట్టూరా తడికలూ అ వారంరోజులూ ఎంతో హాయిగా గడచిపోయింది.

సరిగా నీకు గుర్తుందో లేదో ఒకనాటి రాత్రి వాన కురిసింది. మీ యిల్లు అంతా తడుస్తోంది. అంతా గూటిలో గువ్వలలా ముడుచుకుని కూర్చొన్నాం. ఆ రాత్రి ఎవరికీ నిద్రలేదు. నీవూ, మీ అమ్మా, నాన్నా నన్ను గురించి అభిమానంతో ఎంతగా బాధపడ్డారో నాకు తెలుసు ఆ యింటిలో ఎంత హాయి ఎంత తృప్తి ఆనందం రాజూ మనిషికి కావలసింది మనసుయిచ్చే మరో మనస్సు డబ్బు గాదు; డబ్బును సంపాదించవచ్చు. కానీ మమతలతో నిండిన మనస్సునో?....''

''మన మనస్సులు మంచిగా ఆలోచించాలి. మంచిమార్గాన్ని అనుసరించాలి. మనకు తప్పకుండా మంచి జరుగుతుంది'' అని నీవు అంటూఉంటే, అపర గాంధీ గారురా అని, అందరం ఎగతాళి చేసే వాళ్ళం. కాని, యీ నాడు నిన్ను చూస్తే అది అంతా నిజమనిపిస్తుంది. నీవు నిరూపించావు. ఆ నాడు శెలవల్లో మీ ఊరిలో నున్న మీ యింటికి ఎలావచ్చానో మరల యీ నాడుకూడ అలాగే వచ్చాను. ఆ నాడు ఏలాంటి ఆనందాన్నీ, అనుభూతినీ పొందానో, యీ నాడుకూడ నాకు కరువైన ఆప్యాయతనూ, ఆనందాన్నీ పొందాను. నిన్నుచూస్తే, నాకు ఎంతో తృప్తికలిగింది. నీ అదృష్టంకొద్దీ భార్యా పిల్లలనూ, వాళ్ళ సంగతి నా కెలా


శ్రీ వెంకటేశ్వర పబ్లికేషన్సు,
గుంటూరు - 3

**నూతన ఇంటిగ్రేటెడ్ విద్యాప్రణాళిక ననుసరించి అనుభవజ్ఞులగు ఉపాధ్యాయులచే Revise చేసి ప్రచురింపబడిన**

# మా స్వంత ప్రచురణలు

| | | | |
|---|---|---|---|
| **6వ తరగతి** | ఇంగ్లీషు గైడు | | 1-50 |
| | తెలుగు | „ | 2-20 |
| | సాంఘిక శాస్త్రము | | 1-25 |
| | హిందీ | | 1-50 |
| | సామాన్య శాస్త్రము | | 1-00 |
| **7వ తరగతి** | ఇంగ్లీషు గైడు-కామన్ పరీక్షా ప్రశ్నా పత్రములతో | | 2-00 |
| | తెలుగు | „ | 2-25 |
| | సాంఘిక శాస్త్రము | „ | 1-50 |
| | హిందీ | „ | 1-50 |
| | సామాన్య శాస్త్రము | „ | 1-25 |
| 8వ తరగతి | ఇంగ్లీషు | | 2-75 |
| | తెలుగు | | 2-75 |

| | | |
|---|---|---|
| | సాంఘిక శాస్త్రము | 1-75 |
| | హిందీ | 1-75 |
| | సామాన్య శాస్త్రము | 2-00 |
| | జీవ శాస్త్రము | 1-20 |
| 9వ తరగతి | ఇంగ్లీషు గైడు | 2-75 |
| | తెలుగు „ | 3-25 |
| | సాంఘికశాస్త్రము | |
| | ఫిజికల్ సైన్సు (Physical) | 2-50 |
| | జీవ శాస్త్రము (Natural) | |
| | హిందీ | 2-25 |
| 10వ తరగతి | ఫిజికల్ సైన్సు (Physical) | 3-00 |
| | జీవ శాస్త్రము (Natural) | 1-60 |
| | సాంఘిక శాస్త్రము | 2-25 |

**వ్యాపారస్తులకు భారీ కమీషన్ ఇవ్వబడును.**

తెలుసు నమకుంటావేమో. ముఖం చూస్తేనే తెలుస్తుంది. తృప్తిగ జీవించటమే కావలసింది. నీవు మా అమ్మాయిని గురించి చెప్పేటప్పుడు నిన్ను నీవే మరచి పోతావు. సుమిత్ర "నీవు అలా మీ అమ్మాయిని గురించి చెబుతూంటే, మీ అమ్మాయికి దిష్టి తగులుతుం"దంటూ ఉంటుంది. నిన్ను చూస్తే నాకు చాలా జెలసీగా ఉందిరా. మీ ఆఫీసర్, ఆయన భార్యా కూడ నిన్ను వాళ్ళబిడ్డగా చూసుకుంటారు. అదృష్టం ఎవరిసొమ్ము చెప్పు!"

"రాజూ, నీ కొకవిషయం చెప్పాలిరా. నీకు తెలుసునో లేదో. నేను మా మేనమామను కాదని సుమిత్రను చేసుకున్నా. వాళ్లు ఏమీ లేనివాళ్ళు. బ్రతికి చెడిన కుటుంబం, అంతస్తులలో అంతులేని తేడా ఉందనీ అయినవాళ్ళ నందరిని కాదన్నాననీ అందరికీ నా మీద కక్ష మా యింటికి ఎవరూరారు. మేమూ ఎవరింటికీ వెళ్ళమురా. మా యిల్లు వాళ్ల యిళ్ళకు ఎంత దూరమో వాళ్ళయిళ్లూ నా ఇంటికీ అంతే దూరం గదరా. వాళ్ళందరకూ మస్తుగా డబ్బు ఉంది. నాకు లేదనిగాదు. అమ్మా, నాన్నా, నన్నూ, ఆస్తినీ, మా మేనమామ చేతుల్లో పెట్టి పోయారు. ఆయన నమిలి పారవేయగా నాకూ, యిరవై ఎకరాల పొలం, ఆ పొలం మధ్యలో ఒక మేడ. బాబుకీ మాకూ కాలం హాయిగా గడచిపోయింది. యింత వరకూను. జీవితం అనుకొన్నట్టుగా సాఫీగా నడవదుగా అలా గడచిపోతే ఈ జీవితానికి ఒక హద్దూపొద్దూ ఉండదేమో! సాఫీగా వెళ్ళే మా జీవిత ప్రవాహానికి యీ వ్యాధి అందరినీ కాదని సుమిత్రను చేసుకున్నందులకు పాపఫలం అంటున్నారు. పాపం, నన్నుచేసుకుని సుమిత్ర మటుకు ఏమి సుఖపడింది చెప్పు?....లేని వాడ్ని ఎవరిని చేసుకున్నా నాలో నాలో చేసుకుంటూ యిలాంటి బాధ లేకుండా సుమిత్ర జీవితం హాయిగా గడిచిపోయే దేమో!"

"ఏరా రాజా? మీ అమ్మాయిని మా అబ్బాయికి యిస్తావటరా? వ్యాధిగ్రస్తుని కొడుకు. వాడికొడుక్కి పిల్ల నివ్వటమా అనుకుంటావా రాజా! ఇప్పుడు సుమిత్రను అంటున్నారు. రేపు అంతా నా బాబునూ అనవచ్చు గదరా! అది సహజమేగా? నా మనస్సును నొప్పించావు గదూ! మాట వరస కన్నారా రాజూ, ఆ రోజుల్లోకూడ నీ మాట విని చదవకుండా గాలిగా తిరిగి నీ మనస్సును కష్టపెడుతూ ఉండేవాడ్ని గదూ! నా మనస్సులోని బాధ అలాంటిది. ఏది ఏమయినా యిది మన మనస్సులోనే ఉండనీ, నేనే బతికిఉంటే మీ అమ్మాయినీ ఎత్తుకొచ్చి మా అబ్బాయికి చేసుకుంటానురా! "మా అమ్మాయి ఇష్టం" అంటున్నావురా! ఒరేయి మీ అమ్మాయికి యీ మామయ్య విషయం చెప్పావురా? మీ ఆవిడ ఫోటోచూస్తే నా సొంత చెల్లెలను చూపినట్టుందిరా! మీ అమ్మాయి గనుక, మా అబ్బాయిని చూస్తే, వదలి పెట్టదు సుమా, నీకు కాపలా తప్పదు."

"ఎప్పుడు వస్తారురా మా యింటికి? తప్పు....తప్పు, మీ అమ్మాయి యింటికి మీరు తప్పక రావాలి, వేసవికాలం, యీ తోటలో చల్లగా, హాయిగా ఉంటుంది. మీరు వేసవి శెలవలకు వచ్చి ఒక నెల రోజులయినా ఉండివెళ్ళాలి. టవునుకు కొంచెం దూరమైనా అన్ని సౌకర్యాలు ఉన్నాయి. మీ ఆఫీసర్ దంపతులనుకూడ నా తరపున ఆహ్వానించి మీ రందరూ రావాలి. వాళ్ళ కుమారుడు మా మేడలోకి పైన అన్ని సౌకర్యాలూ చేయగలను. వాళ్ళిద్దరూ నాకు ఎప్పుడూ గుర్తుకొస్తుంటారు కారుకూడ బుక్ చేశాను నాలుగయిదు నెలల్లో వస్తుంది వాళ్ళు యీ చుట్టుప్రక్కల ప్రాంతాలుకూడ చూడవచ్చు వారికి చెబుతావుగదూ అన్నీ ఉన్నాయి. అనుభవించే అదృష్టం ఉండాలిగా! అప్పుడప్పుడు ఉత్తరాలు రాస్తుండరా! మీ ఆవిడనూ, పిల్లలనూ అడిగానని చెప్పవలెను. ఇంకేమిటికబుర్లు చెప్పు. ఉంటానురా, తప్పక ఉత్తరం రాస్తావు గదూ?"

* * *

"ఏమండీ;...."

"ఏమిటి.... రేణూ...."

"...... ...... ......"

"పిచ్చిదానా .... తప్పు గాదూ .... ఊరుకో...."

"నన్ను క్షమించరూ?...."

